ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 28.11.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

2. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు వారణాసిలో కాశీ తమిళ సంగమం ఐదవ ఎడిషన్‌ను ప్రారంభించారు.

3. ఆరోగ్య సంరక్షణ రంగంలో భారత్ ప్రపంచ శక్తి కేంద్రంగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

4. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఉదయం 11 గంటలకు ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ, విదేశాల్లోని ప్రజలతో తమ ఆలోచనలను పంచుకుంటారు.

CABINET DELIMITATION BILL

కేంద్ర మంత్రివర్గం నియోజక వర్గాల పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లుకు, అలాగే మహిళా రిజర్వేషన్‌కు బిల్లుకు ఆమోదం తెలిపింది. ఈ బిల్లులు చట్టరూపం దాల్చితే అన్ని రాష్ట్రాల్లో సీట్ల సంఖ్యను 50 శాతం పెంచడానికి మార్గం సుగమమవుతుందని, దీని ద్వారా 2029 లోక్‌సభ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు అవకాశం కలుగుతుందని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఒక సామాజిక మద్యమ పోస్ట్‌లో తెలిపారు.
ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా కోట్లాది మంది మహిళలకు నాయకత్వం వహించడానికి, ప్రాతినిధ్యం పొందడానికి కొత్త అవకాశాలను కల్పిస్తుందని మంత్రి అన్నారు. దేశ విధాన రూపకల్పన,

నిర్ణయాక ప్రక్రియలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇది ఒక చారిత్రాత్మక ముందడుగు అని అని ఆయన తెలిపారు.

NSD

EVE PM- DELIMITATION BILL

పార్లమెంటుతో పాటు రాష్ట్రాల శాసనసభలలో మహిళలకు మరింత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే తమ హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమంలో ఉంచిన ఒక పోస్టులో మహిళా రిజర్వేషన్ల ఆకాంక్ష దశాబ్దాలుగా కొనసాగుతోందని, ఇందుకు సంబంధించి దేశవ్యాప్తంగా ఎంతోమంది మహిళలు రాసిన లేఖలు, వ్యక్తిగత భేటీల ద్వారా తమ అభిప్రాయాలను తెలియజేశారని ప్రధానమంత్రి గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా ఉన్న నారీ శక్తి మద్దతుతో ప్రభుత్వ సంకల్పం మరింత దృఢంగా ఉందని స్పష్టం చేశారు.

BYTE- NARENDRA MODI

NSD

SHAH WOMEN BILL

132వ రాజ్యాంగ సవరణ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. చట్టసభల్లో మహిళలకు బలమైన ప్రాతినిధ్యం కల్పించడం మోదీ ప్రభుత్వ దృఢ సంకల్పమని మంత్రి తమ సామాజిక మాధ్యమ ఖాతాలో పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ మహిళల దశాబ్దాల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడబోతోందని అమిత్ షా అన్నారు. 'నారీ శక్తి వందన్ అధినియం' ద్వారా రూపొందించిన లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు ఇప్పుడు వాస్తవ రూపం దాల్చనుందని తెలిపారు.

NSD

RIJIJU - WOMEN RESERVATION BILL

మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులకు మద్దతు ఇవ్వాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ఈరోజు మీడియాతో మాట్లాడుతూ... మహిళా సాధికారత, రాష్ట్ర అసెంబ్లీలు, లోక్‌సభలో మహిళలకు పూర్తి ప్రాతినిధ్యం కల్పించడం అనేది రాజకీయ అంశం కాదని, అది ఒక జాతీయ అంశం అని అన్నారు. ఈ బిల్లులలో ఏ ఒక్క వ్యక్తికి గానీ, రాష్ట్రానికి గానీ ఆందోళన కలిగించే నిబంధన ఒక్కటి కూడా లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తి తర్వాత, కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ రాజకీయ వైఖరిని మార్చుకుని, మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుకు మద్దతుగా ఏకతాటిపైకి వస్తాయని ఆశిస్తున్నట్లు రిజిజు పేర్కొన్నారు.

BYTE- KIREN RIJIJU

NSD

DMK

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో తమిళనాడుకు ఉన్న 7.18 శాతం వాటాను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తే, ఆ బిల్లుకు మద్దతు ఇస్తామని డీఎంకే అధ్యక్షుడు ఎం.కె. స్టాలిన్ స్పష్టం చేశారు. మొత్తం స్థానాల సంఖ్యను పెంచినా, రాష్ట్రాల స్థానాలు తగ్గకూడదని, 1971 జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాల మధ్య గల ప్రాతినిధ్య నిష్పత్తిని యథాతథంగా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయమైన వాటా కోసం గతంలో రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ఆమోదించామని గుర్తు చేశారు. రాష్ట్ర శాతం వాటాలో ఎలాంటి మార్పు లేకుండా తమిళనాడు ప్రాతినిధ్యం పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో తమిళనాడుకు 42 లోక్‌సభ స్థానాలు ఉండగా, 1976 నియోజకవర్గాల పునర్విభజన తర్వాత అవి 39కి తగ్గాయని స్టాలిన్ పేర్కొన్నారు.

పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో 1971 జనాభా లెక్కల ఆధారిత రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్య నిష్పత్తిని మరో 25 ఏళ్ల పాటు కొనసాగించాలని డిమాండ్ చేయాలని ఎంపీలకు సూచించారు.

NSD

EVE. VP KASHI TAMIL SANGAMAM 5.0

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు వారణాసిలో 'కాశీ తమిళ సంగమం' ఐదవ ఎడిషన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ఈ వేడుక డిసెంబర్ 12 వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ.. కాశీ, తమిళనాడు మధ్య ఉన్న చిరకాల నాగరికత బంధాలను, అలాగే భారతదేశ భాషా, సాంస్కృతిక వైవిధ్యాన్ని వేడుకగా జరుపుకోవాల్సిన ప్రాముఖ్యతను చెప్పారు. అనంతరం వారణాసిలో జరిగిన ఈ ఐదవ ఎడిషన్ వేదికపై 10 విదేశీ భాషలతో సహా మొత్తం 50 భాషలలో అనువదించబడిన 'తిరుక్కురల్' గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు.

NSD

PM - KASHI TAMIL SANGAMAM

గత కొన్నేళ్లుగా 'కాశీ తమిళ సంగమం' సాంస్కృతిక, మేధోపరమైన మార్పిడికి ఒక శక్తివంతమైన వేదికగా ఎదిగిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇది 'శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని మరింత బలోపేతం చేసిందని పేర్కొన్నారు. 'కాశీ తమిళ సంగమం ఐదవ ఎడిషన్ ఈరోజు ప్రారంభం కావడం పట్ల ప్రధానమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. తమిళనాడు, ఇతర ప్రాంతాల నుండి నిత్యనగరి కాశీకి విచ్చేస్తున్న వారందరికీ ఆయన స్వాగతం పలికారు.

NSD

JITENDRA - HEALTHCARE CONCLAVE

ఆరోగ్య సంరక్షణ రంగంలో భారత్ ప్రపంచ శక్తి కేంద్రంగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన 'గ్లోబల్ హెల్త్ కేర్ కాన్క్లేవ్ 2026'లో ఆయన మాట్లాడుతూ... స్వదేశీ పరిశోధనలు, వైద్య

రంగంలో ఆవిష్కరణలు, అందుబాటు ధరలలో ఆధునిక చికిత్సల ద్వారా ఈ మార్పు సాధ్యమవుతోందని పేర్కొన్నారు.

వ్యాక్సిన్లు, యాంటీబయాటిక్స్, క్యాన్సర్ చికిత్సలలో దేశం స్వదేశీ పరిష్కారాలను అభివృద్ధి చేస్తోందని, తక్కువ ఖర్చుతో కూడిన నాణ్యమైన వైద్య సేవలకు కేంద్రంగా ఎదుగుతోందని డాక్టర్ సింగ్ చెప్పారు. భారతదేశంలో పెరుగుతున్న శాస్త్రీయ సామర్థ్యాలు, ప్రత్యేకమైన జన్యు వైవిధ్యం, ప్రెసిషన్ మెడిసిన్‌లో సాధించిన పురోగతి ప్రపంచ ఆరోగ్య సంరక్షణకు తోడ్పడేందుకు అపూర్వమైన అవకాశాలను సృష్టించాయని మంత్రి తెలిపారు.

NSD

PM- MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు ఉదయం 11 గంటలకు ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో దేశ, విదేశాల్లోని ప్రజలతో తమ ఆలోచనలను పంచుకోనున్నారు. నెలవారీ రేడియో కార్యక్రమమైన మన్ కీ బాత్‌లో ఇది 140వ సంచిక, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్ ల ద్వారా, ఏఐఆర్ న్యూస్ వెబ్‌సైట్‌తో పాటు న్యూస్ ఆన్ ఎయిర్ మొబైల్ యాప్‌లో ప్రసారమవుతుంది. అలాగే ఏఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, ప్రధానమంత్రి కార్యాలయం, కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖల యూట్యూబ్ ఛానెళ్లలో కూడా ఇది ప్రత్యక్ష ప్రసారం కానుంది. హిందీ ప్రసారం ముగిసిన వెంటనే ఆకాశవాణి కేంద్రాలు ఈ కార్యక్రమాన్ని ప్రాంతీయ భాషల్లో ప్రసారం చేస్తాయి.

NSD

UTTARAKHAND ROAD ACCIDENT

ఉత్తరాఖండ్‌లోని పౌరీ గర్వాల్ జిల్లా రిఖ్నిఖాల్ ప్రాంతంలో ఈరోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందగా, మరో నలుగురు గాయపడ్డారు. రిఖ్నిఖాల్ నుండి భంగల్వార్ వెళ్తున్న ఒక ఈకో వాహనం కల్వారీ గ్రామం సమీపంలో అదుపుతప్పి దాదాపు 300 మీటర్ల

లోతైన లోయలో పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో వాహనంలో 12 మంది ప్రయాణిస్తున్నారు.

NSD

PREZ-PM-UTTARAKHAND

ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రాష్ట్రపతి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

NSD

PM - BHUPEN

డాక్టర్ భూపేన్ హజారికా శతజయంతి ఉత్సవాల ముగింపు వేడుకల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు న్యూఢిల్లీలో పాల్గొంటారు. డాక్టర్ భూపేన్ హజారికా 1926వ సంవత్సరం సెప్టెంబర్ 8న అస్సాంలోని సాదియాలో జన్మించారు. అస్సాం సాంస్కృతిక చరిత్రలో డాక్టర్ హజారికాకు ప్రత్యేక స్థానం ఉంది.

NSD

EVE. TN DEEPAM

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తమిళనాడులోని మదురై జిల్లా తిరుపరంకుండ్రం కొండపై ఉన్న రాతి స్తంభం వద్ద ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు దీపం వెలిగించారు. అత్యున్నత న్యాయస్థానం ఆదేశం మేరకు, రిటైర్డ్ న్యాయమూర్తులు జస్టిస్ ఎస్. వైద్యనాథన్, జస్టిస్ వి. పరాంతమన్‌ల సమక్షంలో, సీఆర్‌పీఎఫ్ బలగాల కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈ కార్యక్రమం జరిగింది. అర్చకులతో సంప్రదించిన అనంతరం దీపాన్ని వెలిగించారు.

NSD

ANAND DP-I 26-11-2026

CABINET DELIMITATION BILL

The Union Cabinet has approved the Delimitation Amendment Bill and the bill related to Women's reservation. In a social media post, Minister for Law and Justice Arjun Ram Meghwal said that the enactment of the bills will pave the way for a 50 per cent increase in the number of seats across all states, as well as a 33 per cent reservation for women in the 2029 Lok Sabha elections. He said that this initiative will open new opportunities for leadership and representation for millions of women across the country. He added that the growing participation of women in Parliament and state legislative assemblies will give a new voice to their aspirations and a new direction to the decision-making process. Mr Meghwal said that a historic step has been taken under the leadership of Prime Minister Narendra Modi with the resolve to further strengthen the participation of women in the country's policy-making and decision-making processes.

AKSHIT/1254HRS

ANAND: DP-I 28-11-2026

PM- DELIMITATION BILL

Prime Minister Narendra Modi has hailed the approval of the Delimitation Amendment Bill by the Union Cabinet, reaffirming the government's unwavering commitment to fulfilling the promise made to the Nari Shakti of the country. Sharing a video message in a social media post, Mr Modi said that the government had made a promise to the women of the country, and it remains firmly committed to fulfilling it. Mr Modi said, our resolve to empower Nari Shakti remains unshaken. The Prime Minister added that fight to give women representation has been going on for decades and I am one of those trying to make it happen.

BYTE- NARENDRA MODI

SHIVANG/AKSHIT/ RR/ 1327 HRS

PARAS EP-I 28.11.2026

PM- MANN KI BAAT

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme tomorrow at 11

AM. It will be the 140th episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

CB/SHIVANG/1547 HRS

PARAS EP-I 28.11.2026
JITENDRA - HEALTHCARE CONCLAVE

Science and Technology Minister Dr Jitendra Singh has said that India is undergoing a significant transformation in healthcare and is moving towards becoming a global powerhouse. Addressing the Global Healthcare Conclave 2026 in New Delhi today, he said, this tranformation is coming through indigenous research, medical innovation and affordable advanced treatment. Dr Singh emphasised that the country is developing indigenous solutions in vaccines, antibiotics, cancer treatment and emerging as a cost-effective destination for quality healthcare. The Minister added that India's growing scientific capabilities, unique genomic diversity and advancements in precision medicine have created unprecedented opportunities to contribute to global healthcare. Dr Singh added that the convergence of genomics, Artificial Intelligence (AI) and other emerging technologies is creating new possibilities for personalised and targeted treatment.

<><>SAMARTH/1809 HRS

PARAS EP-I 28.11.2026
PREZ-PM-UTTARAKHAND

President Droupadi Murmu and Prime Minister Narendra Modi have expressed grief over the loss of lives in a mishap in Pauri Garhwal district of Uttarakhand. **In a social media post, the President conveyed condolences to all the bereaved families.**

The Prime Minister also conveyed condolences to those who lost their

loved ones and prayed for the speedy recovery of the injured. Mr Modi announced an ex-gratia of two lakh rupees for the next of kin of each of those who lost their lives from the Prime Minister's National Relief Fund. He added, the injured would be given fifty thousand rupees.

<><>RISHU/1756 HRS

PARAS EP-I 28.11.2026

PM - KASHI TAMIL SANGAMAM

Prime Minister Narendra Modi has said that over the years, Kashi Tamil Sangamam has grown into a vibrant platform for cultural and intellectual exchanges. He also stated that this has further strengthened the spirit of Shreshtha Bharat. In a social media post, Mr Modi expressed happiness that Kashi Tamil Sangamam 5.0 has commenced today. He also welcomed to all those coming from Tamil Nadu and other parts to the eternal city of Kashi. Prime Minister said, the theme of this year's Sangamam, Thirukkural Payilvom, is particularly special. He highlighted that the wisdom of the great Thiruvalluvar offers invaluable guidance on numerous aspects of human life. Mr Modi stated that the translation of Thirukkural has been released in 50 languages, including 10 foreign languages.

<><>DIPENDRA/1750

PARAS EP-I 28.11.2026

RIJIJU - WOMEN RESERVATION BILL

Minister of Parliamentary Affairs Kiren Rijiju today appealed to the Congress and other opposition parties to support the Women's Reservation and Delimitation Bills. Speaking to the media in New Delhi, Mr. Rijiju said that women's empowerment and ensuring full representation for women in State Assemblies and the Lok Sabha is not a political issue but a national call. He said, there is not a single provision in the Bills that should raise concern for any person or any state. Mr. Rijiju expressed hope that after the appeal made by Prime Minister Narendra Modi, the Congress and other parties will change their political stand and come together to support the women's reservation and the delimitation bill.

(BYTE- KIREN RIJIJU)

<><>AKSHIT/1720

ANAND DP-I 28-11-2026

SHAH WOMENS BILL

Home Minister Amit Shah lauded the approval of the 132nd Constitutional Amendment Bill and the bill related to Women's Reservation by the Union Cabinet. In a social media post, he said that ensuring strong representation for women in elected bodies has been a firm commitment of the Modi government. Mr Shah said that the decades-long wait of the nation's women is finally coming to an end under the leadership of Prime Minister Narendra Modi. He said that the 33 per cent reservation for women in the Lok Sabha and State Legislative Assemblies, envisioned through the Nari Shakti Vandan Adhiniyam is now set to become a reality. Mr Shah expressed hope that all political parties would extend their support to this historic initiative, which empowers women to become strong partners in governance.

AKSHIT/1350HRS

PARAS : NT EP-I 28.11.2026

EVE. VP KASHI TAMIL SANGAMAM 5.0

Vice-President C. P. Radhakrishnan inaugurated the fifth edition of Kashi Tamil Sangamam in Varanasi today. Union Education Minister Pralhad Joshi along with Uttar Pradesh Chief Minister Yogi Adityanath were present on the occasion. The event, which will continue until December 12. Addressing the gathering, the Vice-President highlighted the timeless civilisational bonds between Kashi and Tamil Nadu and the importance of celebrating India's linguistic and cultural diversity. During the occasion, he released the Thirukkural in 50 languages, including 10 foreign languages, at the fifth edition of Kashi Tamil Sangamam in Varanasi.

This landmark initiative takes the timeless wisdom of Saint Thiruvalluvar to a wider global audience, celebrating the universal values enshrined in this great Tamil classic.

Union Education Minister Pralhad Joshi said that from the sacred Ganga of Kashi to the timeless wisdom of the Thirukkural, the bonds between Kashi and Tamil Nadu reflect the civilisational unity of Bharat.

The theme of Kashi Tamil Sangamam 5.0 is "Thirukkural Payilvom - Thirukkural Abhyas Karen", meaning "Let us Learn the Thirukkural". It is the celebrated work of the great Tamil poet and philosopher Thiruvalluvar.

The focus is on fostering awareness and understanding of the timeless wisdom of the Thirukkural, particularly among students and youth, while encouraging appreciation of India's rich literary traditions and enduring cultural heritage.

<<>>SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/1644

PARAS : NT EP-I 28.11.2026

UTTARAKHAND ROAD ACCIDENT

In Uttarakhand, eight people were killed and four others injured in a road accident in the Rikhnikhal area of Pauri Garhwal district today. The accident occurred near Kalwari village when an Eco vehicle travelling from Rikhnikhal to Bhangalwar lost control and plunged into a nearly 300-metre-deep gorge. Twelve people were travelling in the vehicle. The injured have been taken by ambulance to the Primary Health Centre at Rikhnikhal.

Chief Minister Pushkar Singh Dhami has expressed deep grief over the accident. The Chief Minister conveyed his condolences to the bereaved families and directed the district administration to expedite relief and rescue operations and ensure proper medical treatment for the injured. He also instructed officials to airlift those seriously injured to higher medical centres. The Chief Minister wished all the injured a speedy recovery.

<<>>ANIL DUTT SHARMA/DEHRADUN/MAIL/1647

PARAS : NT EP-I 28.11.2026

REV. EVE TN DEEPAM

Following the order of the Supreme Court, deepam was lit at the stone pillar at Thiruparankundram hill, Madurai in Tamil Nadu today at five pm. The lamp was lit amid tight security and in the presence of retired judges justice S.Vaidyanathan and **Justice V. Parthiban** under the direction of the apex Court. The lamp was lit after consultations with the priests. Prime Minister Narendra Modi has welcomed the move of the Supreme Court. Devotees shouted Arogara when the lamp was lit.

<<>>JOY/CHENNAI/MAIL/1754

ANAND::CR DP-I 28-11-2026

TN-DMK PRESIDENT

In Tamilnadu, DMK President M.K.Stalin has expressed support to the delimitation Bill if the Centre will incorporate the State's 7.18 percent share of the Lok Sabha seats. He also said that the seats should not be reduced

and that the inter state proportion of parliamentary representation based on the 1971 Census should be retained even if the total number of seats is increased.

In his address to the DMK MPs at the Party Headquarters in Chennai today, the DMK leader recalled the efforts taken by the Party earlier by adopting a resolution at the State Assembly for a fair share of seats. He hoped that the State's representation would increase without any change in its percentage share. Observing that Tamil Nādu had 42 Lok Sabha seats earlier, Stalin said that it was reduced to 39 after the 1976 delimitation exercise. In the Party's resolution today, it has been declared that the DMK would not accept any reduction of seats and called upon the members of Parliament to reiterate the continuation of the 1971 Census based inter state representation ratio for another 25 years during the Special session of Parliament. The resolution accused the Congress of changing its position from fair delimitation to No Delimitation.

Joy/Chennai/Mail/ 1310